విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య
www.suryaa.news



# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

27-1-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 148

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం...

- సంతోష్ రావుకు సిట్ నోటీసులు
- రేపు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని ఆదేశాలు
- బీఆర్ఎస్ పార్టీలో కీలక నాయకుడిగా ఉన్న సంతోష్ రావు
- ఇప్పటికే కేటీఆర్, హరీశ్ రావులను విచారించిన సిట్



2లో

## హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం మొదలుపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి

- హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యార్థిగా మారిన సీఎం రేవంత్ రెడ్డి
- 'లీడర్‌షిప్ ఇన్ 21వ శతాబ్దం' కోర్సులో చేరిక
- భారీ హిమపాతం, ప్రతికూల వాతావరణంలోనే తరగతులకు హాజరు
- సీఎం అమెరికా పర్యటనపై ప్రతిపక్ష బీజేపీ విమర్శలు
- ప్రజా బాధ్యతల కంటే వ్యక్తిగత ఆకాంక్షలకే ప్రాధాన్యతా? అని ప్రశ్న





# స్వీయశక్తిని చాటిన భారత్



## దేశవ్యాప్తంగా ఘనంగా గణతంత్ర వేడుకలు

- ఆపరేషన్ సిందూర్ నుంచి దేశీయ క్షిపణుల వరకు
- రిపబ్లిక్ పరేడ్‌లో భారత సైనిక శక్తి ప్రదర్శన
- ప్రత్యేక ఆకర్షణగా బ్రహ్మోస్, ఆకాశ్, సూర్యాస్త్ర
- జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము
- ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులాతో మోడీ
- ప్రత్యేక ఆకర్శణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు
- ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్

**న్యూఢిల్లీ, (ప్రభాత సూర్య):** దేశ రాజధాని ఢిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం

2లో

## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో

# పెరిగిన ఇమేజ్

- మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన
- సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ



**హైదరాబాద్,(ప్రభాత సూర్య):** భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు.

2లో

## రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

- అదేబాటలో కాంగ్రెస్ పాలకులు
- బిజెపి కార్యాలయంలో జెండా ఎగరేసిన రామ్

**హైదరాబాద్, (ప్రభాత సూర్య):** రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులను మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కాలరాశారని.. ఇందిరా, రాజీవ్ గాంధీల బాటలోనే రాహుల్ గాంధీ నడుస్తున్నారని

2లో



## స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

- ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు
- ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత
- గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో పిసిసి చీఫ్

**హైదరాబాద్,(ప్రభాత సూర్య):** స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలి
- బిఆర్ఎస్‌లో చేరిన పలువురు చేవెళ్ల నేతలు
- కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు

2లో

**హైదరాబాద్,(ప్రభాత సూర్య):** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత పోషిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

## భారత్ నూలుపై సుంకాలు విధించాల్సిందే

### బంగ్లా వస్త్రవ్యాపారుల డిమాండ్



**ఢాకా,(ప్రభాత సూర్య):** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథిగా మహమ్మద్ యూనస్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి భారత్-బంగ్లాల మధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు వేగంగా క్షీణిస్తూ వచ్చాయి. మరోవైపు ఆ దేశంలోని హిందువులపై దాడులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి వస్త్ర పరిశ్రమ వర్గాలు మరో డిమాండ్‌ను తెర పైకి తీసుకువచ్చాయి. ఇప్పటివరకు భారత నూలుకు బంగ్లాదేశ్‌లో

2లో

## స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి

- 10 సూత్రాల ఆధారంగా కూటమి ప్రభుత్వం అడుగులు
- సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోంది
- ప్రజలకు మరింతం చేరువగా ప్రభుత్వ సేవలు
- సామాజి పెన్షన్లు, 3 సిటిండర్లతో పేదలకు అండ
- రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి
- అమరావతి గణతంత్ర వేడుకల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్

2లో



**అమరావతి,(ప్రభాత సూర్య):** స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వెల్లడించారు. 10 సూత్రాల ఆధారంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా

మిగతా 2లో

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం...

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ముఖ్య నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ రావుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. రేపు (జనవరి 27) మధ్యాహ్నం మూడు గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఇటీవలే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావులను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు విచారించారు. బీఆర్ఎస్ ముఖ్య నాయకులకు సిట్ దర్యాప్తు బృందం నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

## రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. భారతీయులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని... ఇతర దేశాలకు చెందిన వారికి ఓటు హక్కు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చాలా మంది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేశారని... నెహ్రూ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టారని విమర్శించారు. మొదటిసారి రాజ్యాంగాన్ని అవమానించింది నెహ్రూ అని... అంబేద్కర్‌ను అవమానించారని ఆరోపించారు. అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు.సీఐఆర్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి పథకంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పేదలకు మేలు చేయాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని తెలంగాణ బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ 60 ఏళ్లపాటు దేశాన్ని దోచుకుందని.. పేదలకు మేలు చేసే పథకాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని రాష్ట్ర బీజేపీ చీఫ్ విమర్శించారు. రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ఇవ్వలేదని గుర్తుచేశారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించింది మోదీ ప్రభుత్వమని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రైతులకు ఏమీ చేయలేదని, ప్రధాని కిసాన్ యోజన ద్వారా రైతులకు మోదీ మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. మజ్లిస్‌తో కలిసి కాంగ్రెస్ పని చేస్తోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలంటూ వ్యాఖ్యలు చేశారు. రెండు పార్టీలను తరిమికొట్టి బీజేపీని ఆదరించాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎంపీ లక్ష్మణ్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు- మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాటం విజయవంతమైందని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ సహా వీహెచ్, దానం నాగేందర్, సంపత్, కోదండరాం, బెల్లయ్య నాయక్, చిన్నారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

# ధృతరాష్ట్రపాత

సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారు.చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో చేవెళ్లలో దళితులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చాలా హామీలు ఇచ్చారని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతీ దళిత కుటుంబానికి రూ.12 లక్షలు కాదు కదా.. కనీసం 12 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందరినీ కడుపులో పెట్టుకుని చూసేవారని వివరించారు. నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్‌మంటూ రైతుల అకౌంట్‌లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చన్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు.

## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో

# పెరిగిన ఇమేజ్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త



ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరుకాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

## భారత్ నూలుపై సుంకాలు విధించాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న డ్యూటీ-ఫ్రీ సౌకర్యం తొలగించాలని పట్టుబట్టాయి. లేదంటే ఫిబ్రవరి 1 నుంచి కర్మాగారాలు మూసివేస్తామని బంగ్లా ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఈ మేరకు ఆ దేశ వాణిజ్యశాఖ నుంచి నేషనల్ బోర్డ్ ఆఫ్ రెవెన్యూకు లేఖ అందినట్లు యూనస్ ప్రభుత్వం పేర్కొంది. జనవరి చివరి నాటికి భారత నూలుకు సుంకం లేని దిగుమతి సౌకర్యాన్ని ఉప సంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా అన్ని స్పిన్నింగ్ యూనిట్లలో కార్యకలాపాలు నిలిపేస్తామని దేశీయ మిల్లర్లు హెచ్చరించారు. చాలా ఏళ్లుగా సుంకం లేకుండా భారత్ నుంచి చౌకగా నూలును దిగుమతి చేసుకుంటుండడం వల్ల స్థానిక స్పిన్నింగ్ యూనిట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని వారు లేఖలో పేర్కొన్నారు. దీనివల్ల దేశీయ వస్త్ర పరిశ్రమలో 12వేల కోట్ల కంటే ఎక్కువ విలువైన అమ్ముడుపోని నిల్వలు మిగిలిపోయాయని తెలిపారు. 50కి పైగా వస్త్ర పరిశ్రమలు మూసేయడం వల్ల వేలాదిమంది కార్మికులు నిరుద్యోగులుగా మారారన్నారు. మరోవైపు బంగ్లాదేశ్ వస్త్ర పరిశ్రమ వర్గాల డిమాండ్‌ను అక్కడి వస్త్ర ఎగుమతిదారుల సంఘం వ్యతిరేకిస్తోంది. భారత్ నుంచి దిగుమతి చేసుకున్న నూలుతో పోలిస్తే స్థానికంగా ఉత్పత్తి చేస్తున్న నూలు ఖరీదైనదని ఎగుమతిదారులు పేర్కొన్నారు. అంతర్జాతీయ దుస్తుల బ్రాండ్లు, మెరుగైన నాణ్యత విషయాల్లో ప్రపంచ దేశాలు భారత్‌లో ఉత్పత్తి అయ్యే నూలుకు ప్రాముఖ్యత ఇస్తాయన్నారు. ఇప్పుడు భారత్‌కు ఉన్న డ్యూటీ-ఫ్రీ సదుపాయాన్ని నిలిపివేస్తే అక్కడి నుంచి ఎగుమతులు తగ్గుతాయన్నారు. దీనివల్ల ప్రపంచ దుస్తుల మార్కెట్‌లో పోటీని బంగ్లాదేశ్ ఎదుర్కోలేదన్నారు.

# స్వీయశక్తిని చాటిన భారత్

(మొదటి పేజీ తరువాయి)

దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ



ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

## హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం

## మొదలుపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీలో తన ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. మసాచుసెట్స్‌లోని కేంబ్రిడ్జ్‌లో ఉన్న కెన్నడీ స్కూల్‌లో 'లీడర్‌షిప్ ఇన్ ది 21వ సెంచరీ: కేయాస్, కాన్‌ఫ్లిక్ట్, అండ్ కరేజ్' అనే కోర్సులో ఆయన చేరారు. ఆదివారం స్థానిక కాలమానం ప్రకారం ప్రోగ్రామ్ ఓరియంటేషన్, సహ విద్యార్థుల పరిచయంతో తరగతులు మొదలయ్యాయని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులు జరుగుతున్నాయి. ఈ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి వివిధ తరగతులు, కేస్ స్టడీ అనాలిసిస్, కన్సల్టేటివ్ గ్రూప్ వర్క్‌లో పాల్గొంటున్నారు. ఈ కోర్సులో భాగంగా ఆయన ఇతర విద్యార్థులతో కలిసి అసైన్‌మెంట్లు, హోంవర్క్, గ్రూప్ ప్రాజెక్టులు పూర్తి చేయాల్సి ఉంటుంది. జనవరి 30 వరకు ఈ తరగతులు కొనసాగుతాయి. కోర్సు పూర్తయ్యాక రేవంత్ రెడ్డి హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ అందుకుంటారు. స్వతంత్ర భారత చరిత్రలో ఒక ముఖ్యమంత్రి పదవిలో ఉండగా ఐవీ లీగ్ యూనివర్సిటీలో ఇలాంటి కోర్సులో చేరడం ఇదే తొలిసారని సీఎంవో పేర్కొంది. ఐదు ఖండాలకు చెందిన 20కి పైగా దేశాల నుంచి వచ్చిన వారు ఈ తరగతులకు హాజరవుతున్నారు.మరోవైపు, బోస్టన్ ప్రాంతంలో 'ఫెర్న్' అనే మంచు తుపాను కారణంగా అత్యవసర పరిస్థితి నెలకొంది. రెండు అడుగుల మేర హిమపాతం, మైనస్ 20 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇంతటి ప్రతికూల వాతావరణంలోనూ రేవంత్ రెడ్డి తరగతులకు హాజరవుతున్నారు. గత వారం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొన్న అనంతరం ఆయన నేరుగా అమెరికా వెళ్లారు.అయితే, సీఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో కోర్సులో చేరడంపై ప్రతిపక్ష బీజేపీ విమర్శలు గుప్పించింది. నాయకత్వం అనేది స్వల్పకాలిక కోర్సుల ద్వారా కాకుండా, పాలన, జవాబుదారీతనం, క్షేత్రస్థాయిలో ఫలితాల ద్వారా నిరూపించుకోవాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్ వ్యాఖ్యానించారు.

## స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. జీరో పావర్టీ, ఎన్టీఆర్ భరోసా ద్వారా పెన్షన్ అందించి పేదలకు అండగా ఏపీ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. సేవలను వేగవంతంగా, జీవనాన్ని సులభంగా, పరిపాలనను మరింత తెలివైనదిగా మార్చుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం ఒక్కటే.. సేవల అందించడం మెరుగుపరచడం, ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తుందన్నారు. దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 ఎల్పీజీ సిలెండర్లను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కోసం ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని స్త్రీ శక్తి పథకం ద్వారా అందిస్తోందని చెప్పారు. రూ.978 కోట్ల నిధులను ప్రధానమంత్రి స్వనిధి కోసం ఖర్చు చేశామని పేర్కొన్నారు. పది సూత్రాలు అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు. ఇక ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో సామాజిక పెన్షన్లు అత్యంత కీలకమైనవని అభివర్ణించారు. ప్రతి నెలా 63 లక్షల మందికిపైగా ప్రజలకు సామాజిక పెన్షన్లు అందిస్తున్నట్లు గుర్తు చేశారు గవర్నర్. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందన్నారు. అలాగే పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై ఈ ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. నీటి భద్రత ప్రభుత్వ విధామని చెప్పారు. పోలవరంతో సహా అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయడంపై ప్రభుత్వం ఇప్పటికే దృష్టి కేంద్రీకరించిందని చెప్పారు. పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై ఇతర రాష్ట్రాలకు ఇబ్బంది కలగకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు.

# మత్తు పదార్థాలు డ్రగ్స్ నిర్మూలన కోసం పాదయాత్ర

## పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి




**సంస్థాన్ నారాయణపురం, జనవరి 25( ప్రభాత సూర్య):** “నిషా ముక్త్ భారత్ మూమెంట్” -- హెచ్ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ప్రజల ఆరోగ్య పరిరక్షణ, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడే లక్ష్యంతో హెచ్ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన “నిషా ముక్త్ భారత్ మూమెంట్” అఖిల భారత పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. ఈ ఉద్యమంలో భాగంగా సశీస్థాన్ నారాయణపురం (రాచకొండ) నుండి అధికారికంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రజల్లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పిలుపునిచ్చారు. ఆదివారం నారాయణపూర్ మండల కేంద్రంలోని అన్నపూర్ణ సేవా ట్రస్ట్ వద్ద, రాబోయే అఖిల భారత పాదయాత్ర విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ దైవ అనుగ్రహం కోసం సంకల్ప దీక్ష కార్యక్రమాన్ని శంకర్ స్వామి చేతుల మీదుగా హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బొల్లోజు శ్యామ్ కుమార్, నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ, డ్రగ్స్,మద్యం, సిగరెట్లు, గుట్కా, పాన్ వంటి మత్తు పదార్థాలు నేడు సమాజానికి, ముఖ్యంగా యువత భవిష్యత్తుకు పెనుముప్పుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిపై ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికన కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అమలు చేస్తున్న మద్యం నియంత్రణ పాలసీ ఒక గొప్ప ప్రజాహిత సాధనగా నిలిచిందని పేర్కొంటూ, ఆయనను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలోని మిగతా ఎమ్మెల్యేలు కూడా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మద్యం నియంత్రణపై నూతన పాలసీలను తీసుకురావాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. పాదయాత్ర ద్వారా గ్రామగ్రామానా తిరుగుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడం, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడమే హెచ్ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, యువత, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ సంపూర్ణ మద్దతు అందించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవాలని ఎల్లంకి గ్రామ నివాసులు అవనిగంటి మల్లేష్, హరి ప్రసాద్ ట్రస్ట్ చైర్మన్ కి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి వార్డు సభ్యులు సూర పెల్లి వెంకటేష్, ట్రస్టు సభ్యులు చెన్నోజు సాయినాథ్, కారింగ సిద్ధూ, మేకల వెంకటేశం, సికిలామెట్ల శశికాంత్, వడ్డేపల్లి వంశీ,మక్తల్ సాయిరాం, సికిలామెట్ల నరేష్ కుమార్,వార్డు మెంబర్లు సూరపల్లి వెంకటేష్, బల్గురి శివ,కట్ల వనజ భాస్కరాచారి,నీళ్ల అనిత శంకర్, చింతల సత్యనారాయణ శైలజ,చిలివేరు రమాదేవి శంకర్,సభావాత్ రఘునాయక్,యూసఫ్, వెంకం భావి తండా సర్పంచ్ పానుగోతు బాలు నాయక్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్,గడ్డం యాదగిరి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికురాలి చేత జెండావిష్కరణ



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 26( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల సర్వేల్ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ మాదిగ విద్యార్థి, యువత ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికురాలు బోయ యాదమ్మ చేత జాతీయ జెండావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్న ఇంకా దేశంలో అసమానతలు రోజురోజుకు పెరుగుతూ ఉన్నాయని అన్నారు. ఒకవైపు అభివృద్ధి అంటూనే మరోవైపు నిరుద్యోగం, ఆకలి చావులు, దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరుగుతూ ఉన్నాయి. ఈ అసమానతలు తగ్గి రాజ్యాంగ ఫలాలు అందరికీ సమానంగా అందడం కోసం యావత్ భారత ప్రజానీకం కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలక రాజు చందన రాజు, మాజీ సర్పంచులు కట్టెల బిక్షం, మానుపాటి సతీష్, వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, న్యాయవాది కట్టెల లింగస్వామి, మాదిగ విద్యార్థి, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి యువత పాటుపడాలి : పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్

### అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**మునుగోడు జనవరి 26( ప్రభాత సూర్య ) :** మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు..దేశం కోసం ప్రతి ఒక్కరు తమ సమయాన్ని కేటాయించాలని ,యువత దేశాభివృద్ధికోరకు తోడ్పడాలన్నారు..భారత రాజ్యాంగాన్ని గౌరవించలన్నారు.. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల వేషాదరణ ఆకట్టుకుంది..అధ్యక్షులు పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,గౌరవ అధ్యక్షులు గాదరి శరణార్థి,పాఠశాల ప్రిన్సిపాల్ సుంకరి బిక్షం గౌడ్,గోలి రామదాసు, బొల్లు సైదులు, ముచ్చపోతుల శ్రీకాంత్,సిరిగమల్ల రమేష్,పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్,పెరుమాళ్ళ రాజీవ్,పెరుమాళ్ళ శ్రీరామ్ కుమార్,గంగుల కృష్ణయ్య,కట్ట నరసింహ,గాదరి దశరథ,ముచ్చపోతుల భరత్,గాలి జీవన్,ముచ్చపోతుల పవన్.పందుల పర్వతాలు,దుబ్బ భాస్కర్,అయితరాజు సత్యం, జట్టగొని వెంకన్న,రెడ్డిమళ్ళ వెంకన్న,దుబ్బ అనీల్, పెరుమాల్ల రాము,చింతపల్లి వినయ్ కుమార్,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,గ్రామస్థులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...



చందానగర్ ప్రభాత సూర్య : పీజేఆర్ స్టేడియం చందానగర్ లో స్పందన సేవా సంస్థ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శు భాకాంక్షలు తెలిపిన రామొస్ మానవ హక్కుల ఫౌండేషన్ జాతీయ చైర్మన్ మరియు బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ దేశ ప్రజలందరికీ..దేశాన్ని బానిస సంకెళ్ళ నుంచి విముక్తి చేయడానికి ప్రాణాలను సైతం లెక్కచేయని విరులందరినీ మనం స్మరించుకోవాల్సిన సమయం ఇదిఆత్యాగధనులు,స్ఫూర్తిప్రధాతలను గౌరవించుకుంటూ దేశ నవనిర్మాణంలో భాగస్వాములవడం మనందరి బాధ్యత. ప్రపంచపటంలో భారత్ ను సర్వతోముకా భివృద్ధి దిశగా అడుగు లేయించడంలో అండగా నిలవాలని కోరుకుంటూ మనకు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అయినప్పటికీ మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతూనే ఉన్నాయి కాబట్టి ప్రజలందరిని చైతన్యవంతం చేసి వారికి హక్కులపై అవగాహన కల్పించడంలో పేదలకు సేవ చేసే కార్యక్రమంలో స్పందన సేవా సంస్థ ముందుండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో స్పందన సేవా సంస్థ చైర్మన్ కొమ్ముల శ్యాము,పి జే ఆర్ స్టేడియం ఆటో యూనియన్ ప్రెసిడెంట్ బేకరీ ఆనంద్, షేక్ సలీం, అలిగే వినోద్, అబ్బురబోయిన రవి, షేక్ హాజీ, కోళ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## మాదాపూర్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు....

మాదాపూర్ ప్రభాత సూర్య : దేశభక్తి, ఐక్యతకు ప్రతీకగా మాదాపూర్ లో నీ అయ్యప్ప సొసైటీ లేబర్ అడ్డా వద్ద నూకల ప్రేమ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు జాతీయ గౌరవం, సాంస్కృతిక ఐక్యత, సామాజిక సమగ్రతను ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంటెస్టెడ్ కార్పొరేటర్లు మహిపాల్ యాదవ్, నగేష్ నాయక్ కు లు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు ఐక్యత, నిజాయితీ, దేశసేవ విలువలను కాపాడుతూ రాజ్యాంగ ఆత్మను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి శ్యామ్ లేటి కృష్ణ, రామస్వామి, అశోక్, జగన్, శంకర్ నాయక్, సర్దార్,నరేష్,సురేష్, మోహన్ రెడ్డి,సురేష్ నాయక్,అశోక్,ఫిరోజ్, అఫ్రోజ్,ఇమ్రోజ్,శెంకర్ నాయక్, జాశ్వ, సుధాకర్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు....



**మాదాపూర్ ప్రభాత సూర్య :** దేశభక్తి, ఐక్యతకు ప్రతీకగా మాదాపూర్ డివిజన్ పరిధిలో లో నీ సాయి నగర్ అయ్యప్ప సొసైటీ,మెగా హిల్స్, గుట్టల బేగంపేట్ వడ్డెర బస్తి, కాకతీయ హిల్స్ వివిధ ప్రాంతాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఐక్యత, నిజాయితీ, దేశసేవ విలువలను కాపాడుతూ ఆత్మను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలు గణతంత్ర ఆత్మను చాటడమే కాకుండా, దేశభక్తి, ఐక్యత, అభివృద్ధి పట్ల సమాజం యొక్క అంకితభావాన్ని మరింత బలపరిచాయి. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 26(ప్రభాత సూర్య):** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా జనగాం గ్రామంలో అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహం వద్ద కూడలిలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన నాయకులు కొండూరు వంశీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల పోరాటాల ఫలితంగానే నేడు భారత ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారన్నారు. ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. భారతీయులందరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బైకని రాజు,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జీ రహమాన్, సీనియర్ నాయకులు కొండూరు స్వామి,నాతి కృష్ణయ్య,మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,మంచాల జంగయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉదయ,మాజీ ఉప సర్పంచ్ కొండూరు మల్లేష్,యువజన సంఘం నాయకులు ఐతరాజు కిరణ్,రవి,రాజు,కప్పల కిరణ్, శనిగల నరేష్,నాతి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...



మాదాపూర్ ప్రభాత సూర్య : మాదాపూర్ డివిజన్ పరిధిలో నీ హరిజన్ భాస్తి లో హరిజన్ భాస్తి సభ్యులు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరిజన్ భాస్తి సభ్యులు మాట్లాడుతూ..మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను అర్పించారు. వారి త్యాగాల ఫలితమే ఈ రోజు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నాం. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించింది అని ఆయన అన్నారు. దేశ అభివృద్ధి అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత కూడా, మన కాలనీ, మన డివిజన్, మన నగరం అభివృద్ధి చెందాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరం అని ఈ పవిత్రమైన గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన దేశ ఐక్యతను, సమగ్రతను కాపాడుకుంటూ, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరం బాధ్యతగా ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, యాదయ్య, దశరత్, కృష్ణ, ప్రభు, సుధాకర్, రాజు, బిక్షపతి, కిట్టు, యాదయ్య, జగన్, రాజు, రామస్వామి , మహేష్,గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవం సందర్భంగా గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరశీ...

**మియాపూర్ ప్రభాత సూర్య :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మక్త మహబూబ్ పేట్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి శేరిలింగంపల్లి కాంటెస్టేడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ హాజరై జాతీయ జెండాను ఎగుర వేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గణేష్ ముదిరాజ్ చేస్తున్న సేవలు అమోగమని అభినందించారు. పేద ప్రజలు, పార్టీకి చేస్తున్న సేవలు పార్టీ గుర్తించి గణేష్ కు మంచి అవకాశం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైద్య శిబిరం లో పలు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

## క్రైమ్ మిర్రర్ క్యాలెండర్ ఆవిష్కరించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 26( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో క్రైమ్ మిర్రర్ క్యాలెండర్ ఆవిష్కరించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి పాలకవర్గం. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్ శ్రీరామలింగేశ్వర దేవాలయ చైర్మన్ గా విధ్యాసాగర్



**వేములపల్లి ప్రభాత సూర్య న్యూస్ జనవరి 26:** నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో పురాతన కాలం నుండి పేరుగాంచిన శ్రీ పార్వతి రామలింగేశ్వర దేవాలయ చైర్మన్ గా సోమవారం బ్రహ్మదేవర విద్యాసాగర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ పిల్లల సందీప్, లక్ష్మీదేవి గూడెం సర్పంచ్ ఎలికట్టి భరత్ ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా నూతనంగా ఎన్నికైన సాగర్ కు పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మార్చి నెలలో శ్రీ రామలింగేశ్వర జాతరకు పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 26( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ విలువలతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం

సర్పంచ్ ఎలికట్టి భరత్






**వేములపల్లి ప్రభాత సూర్య న్యూస్ జనవరి 26:** వేములపల్లి మండల పరిధిలోని లక్ష్మీదేవి గూడెం గ్రామంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలికట్టి భరత్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలికట్టి భరత్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని తెలిపారు. రాజ్యాంగ విలువలను ఆచరించడమే నిజమైన దేశభక్తి అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని అన్నారు. గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పనిచేస్తే లక్ష్మీదేవి గూడెం గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ ఎలికట్టి భరత్ బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులకు స్వీట్లు పంచి పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని హితబోధ చేశారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ మంచి విలువలతో జీవితం నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కళ్యాణి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, గ్రామపంచాయతీ చేపట్టే కార్యక్రమాలకు అందరూ తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గంటా స్వాతి నరసయ్య, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## మానవత్వ చాటుకున్న లోయపల్లి 3వ వార్డు మెంబర్ కొర్ర బాలు నాయక్



**మంచాల, జనవరి 26(ప్రభాత సూర్య):** రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లోయపల్లి గ్రామం లో చదువుకున్న పాఠశాల పై మమకారం: రూ. 20 వేలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన వార్డు సభ్యుడు కొర్ర బాలు నాయక్ తాను చదువుకున్న బడికి ఏదో ఒకటి చేయాలన్న సంకల్పంతో, మంచల్ మండలం లోయపల్లి గ్రామ మూడో వార్డు సభ్యుడు కొర్ర బాలు నాయక్ తన ఉదారతను చాటుకున్నారు. లోయపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల భద్రత దృష్ట్యా తన సొంత నిధులు రూ. 20,000 వెచ్చించి సీసీటీవీ (సీసీటీవీ) కెమెరాలను ఏర్పాటు చేయించి అందరికీ ఆదర్శంగా నిలిచారు కొర్ర బాలు నాయక్ ప్రాథమిక విద్యను ఇదే లోయపల్లి ప్రభుత్వ పాఠశాలలో అభ్యసించారు. తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో, పాఠశాల ఆవరణలో నిఘా పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. గత కొంతకాలంగా పాఠశాలలో నెలకొన్న భద్రతా సమస్యలను దృష్టిలో ఉంచుకుని, అత్యాధునిక కెమెరాలను అమర్చారు. కొర్ర బాలు నాయక్ స్పందన నేను ఈ స్థాయికి రావడానికి పునాది వేసిన నా పాఠశాలకు సేవ చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. విద్యార్థులు సురక్షితమైన వాతావరణంలో చదువుకోవాలనే లక్ష్యంతోనే ఈ కెమెరాలను ఏర్పాటు చేశాను. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను, అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా లోయపల్లి గ్రామ సర్పంచ్ రఘురామ్, ఉపసర్పంచ్ బొడ్డుపల్లి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండేటికర్ మహేందర్ జి, కొర్ర శ్రీనివాస్ నాయక్ మాజీ ఎంపీపీ శ్రీపగడ వేణుగోపాల్,మాజీ సొసైటీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కారింగు జంగయ్య, సీనియర్ నాయకులు దండేటి రామచంద్ర, గ్రామ శాఖ అధ్యక్షులు శివ శంకర్, జానయ్య, 8వ వార్డు సభ్యులు నూతన గంటి వెంకటేష్,12 వ వార్డు మెగావత్ బిచ్చిడ సేవ్య నాయక్ బాయ్ కాడి శంకర్ వార్డు మెంబర్ కొర్ర లింగ నాయక్, యువజన సంఘాలు లోయపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఉపాధ్యాయుని బృందం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 26(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 77 ఏళ్లు అవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ,సమానత్వం,లౌకికతత్వం,న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** ఆదిభట్ల సర్కిల్-1 5లో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు రాగన్నగూడ కార్యాలయం లో డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి జెండా ఎగురవేశారు. అలాగే తుర్కయంజాల్ డివిజన్,తొర్రూరు డివిజన్ పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఐక్యత, నిజాయితీ, దేశసేవ విలువలను కాపాడుతూ ఆత్మను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలు గణతంత్ర ఆత్మను చాటడమే కాకుండా, దేశభక్తి, ఐక్యత, అభివృద్ధి పట్ల సమాజం యొక్క అంకితభావాన్ని మరింత బలపరిచాయి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్,రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి,మాజీ ఫ్లోర్ లీడర్స్ కోషిక ఐలయ్య, కళ్యాణ్ నాయక్,మాజీ కౌన్సిలర్ శివలింగం గౌడ్, అనిల్ రెడ్డి,వార్డ్ ఆఫీసర్స్,బిల్ కలెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.







## మాదాపూర్ వార్డ్ ఆఫీస్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**మాదాపూర్ ప్రభాత సూర్య:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాదాపూర్ వార్డు కార్యాలయంలో డీ.సీ. బాలకృష్ణ , కాంగ్రెస్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మహిపాల్ యాదవ్ లు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీలకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగానికి తూట్లు.. ప్రజాస్వామ్యానికి వెన్నుపోట్లు...

### ఫిరాయింపుదారులకు జాతీయ జెండా ముట్టుకునే అర్హత లేదు...

### దమ్ముంటే రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రండి: బీఆర్ఎస్ నేతల సవాల్...

### అంబేద్కర్ సాక్షిగా శేరిలింగంపల్లి లో వినూతన నిరసన.....



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవులు అనుభవిస్తూ.. అదే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి పార్టీలు మారిన ప్రజాప్రతినిధులకు గణతంత్ర దినోత్సవం నాడు జాతీయ జెండా ఎగురవేసే నైతిక హక్కు లేదు. కన్నతల్లి లాంటి పార్టీని, నమ్మిన ప్రజలను మోసం చేసిన ద్రోహులు వారని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం శేరిలింగంపల్లిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్? విగ్రహం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి వినూత్న నిరసన చేపట్టాయి. అంబేద్కర్ విగ్రహానికి వారు వినతి పత్రాన్ని సమర్పించారు. రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాల వేసి, నియోజకవర్గ ప్రజాప్రతినిధుల ఫిరాయింపుల పర్వంపై నిప్పులు చెరిగారు.

**అంబేద్కర్ మళ్లీ పుట్టాల్సిన పరిస్థితులు ఏర్పడినవి....**

ఈ సందర్భంగా మాజీ కనీస వేతనాల బోర్డు చైర్మన్ సామ వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డిలు మాట్లాడుతూ శేరిలింగంపల్లి ప్రజాప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి, పదవికి రాజీనామా చేయకుండా మరో పార్టీలోకి వెళ్లడం రాజ్యాంగ విరుద్ధం, సిగ్గుచేటు. నేటి నాయకుల తీరు చూస్తుంటే.. వీరి భరతం పట్టడానికి అంబేద్కర్ గారు మళ్లీ పుట్టి రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.


**బీ ఫాం ఇచ్చిన పార్టీని వంచించి..**

ఎవరు బీ-ఫాం ఇస్తే గెలిచారో, ఏ గుర్తు చూసి ప్రజలు ఓట్లు వేశారో.. ఆ పార్టీని, ప్రజలను నట్టేట ముంచడం హేయమైన చర్య. దైవసాక్షిగా చేసిన ప్రమాణాన్ని ఉల్లంఘించిన వీరు ప్రజాస్వామ్య వాదులా? లేక పదవీ వ్యామోహంతో కక్కుర్తి పడేవారాని ఘాటుగా ప్రశ్నించారు. ఫిరాయింపులను అరికట్టేలా, పార్టీ మారిన వారిని శాశ్వతంగా అనర్హులుగా ప్రకటించేలా రాజ్యాంగ సవరణ జరగాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం అంబేద్కర్? సాక్షిగా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**భారీగా తరలివచ్చిన ఉద్యమకారులు**

నిరసన కార్యక్రమంలో ప్లకార్డులు చేబూని నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లికార్జున్ శర్మ, పర్నంది శ్రీకాంత్, గంగారాం సంగారెడ్డి, మిద్దెల మల్లరెడ్డి, తిరుమలేష్, బాబు మల్లేష్, శేఖర్ గౌడ్, నిమ్మల రామకృష్ణ గౌడ్, కిరణ్ యాదవ్, కార్తీక్ రాయల, అడ్వకేట్ శ్రీకాంత్ యాదవ్, ప్రకాష్, పొట్ట నరేందర్ యాదవ్, రాజు, ఎండీ సలీం, అనిల్ రెడ్డి, తౌటి సంతోష్ రెడ్డి, వంశీ, ఎండీ గౌస్, వర లక్ష్మీ, జామీర్, అనంత రెడ్డి, కృష్ణ గౌడ్, శోభ, బాబ్యా, జే వీన్ రావు, నగేష్ రెడ్డి, గిరి, ఇబ్రహీం, సునీత, శభనా, దివ్య రెడ్డి, రాజీ, ఫయస్, శ్రీను సహా సుమారు 200 మందికి పైగా కార్యకర్తలు పాల్గొని నిరసన తెలిపారు.

## డీసీఎంఎస్ లో ఉత్తమ సేవలు కనబరిచిన పి గోపికి ప్రశంసా పత్రం అందజేత



**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** సహకార మార్కెటింగ్ శాఖ లిమిటెడ్ ఖమ్మం నందు 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమమును డీసీఎంఎస్ ఇంచార్జి ఆడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు కనబరిచిన డీసీఎంఎస్ నేలకొండపల్లి సూపర్వైజర్ పానుగోతు గోపి కి ప్రశంస పత్రం అందించి అభినందించారు. పెనుబల్లి సూపర్వైజర్ల హిమబిందు సైతం ప్రశంస పత్రం పొందారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన అల్లందేవిచెర్వు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 26(ప్రభాత సూర్య):**77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్లం దేవి చెరువు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు, కొత్తచెరువు కట్ట దగ్గర ఆ గ్రామ సర్పంచ్ శ్రీమతి సుర్వి సౌజన్య రాజుగౌడ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో గ్రామ సర్పంచ్ శ్రీమతి సుర్వి సౌజన్య రాజుగౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం సిద్దిస్తే, స్వతంత్ర భారతదేశాన్ని పరిపాలించుకోవడం కోసం భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి ఈయొక్క రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని దానికి భారతీయులందరూ



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అందరూ గుర్తించుకోవాలని అన్నారు అదేవిధంగా మన అల్లందేవిచెర్వు గ్రామంలో నూతన పాఠశాల భవనము ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ వారి సహకారంతో నిర్మిస్తున్నాము కాబట్టి ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా మన గ్రామంలో భవిష్యత్తులో విద్యాబోధన ఉండబోతున్నది కాబట్టి గ్రామంలోని ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు అందరు కూడా రానున్న విద్యా సంవత్సరానికి మీ యొక్క పిల్లలను మన పాఠశాలలో చేర్పించాలని వారి విద్యా బాధ్యత గ్రామ సర్పంచిగా మేము తీసుకుంటామని దానికోసం అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించడంతోపాటు పిల్లలకు ప్రైవేటు ట్యూషన్ కూడా చెప్పిస్తామని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బ్రహ్మాచారి,గ్రామ ఉపసర్పంచ్ ముక్కెర్ల కవితా స్వామి యాదవ్, సుర్వి కృష్ణవేణి నరేష్ గౌడ్ సురవి వినోద్ కుమార్ గౌడ్ సురవి లింగస్వామి గౌడ్ గుండు లింగస్వామి గౌడ్ అంతటి శివశంకర్ గౌడ్ గోధుమ గడ్డ భవాని లింగారెడ్డి, కారోబార్ అంతటి నాగరాజుగౌడ్,ఆశ వర్కర్ సుర్వి లావణ్య గ్రామపంచాయతీ సిబ్బంది ఏర్పుల నాగేష్ ముక్కెర్ల బిక్షపతి ఏర్పుల గాలయ్య మహిళా సంఘాల నాయకురాళ్లు,సుర్వి పారిజాత,సుర్వి అలివేలు యువజన సంఘాల నాయకులు గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## తెలంగాణ మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం 12వ మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన తంబూరి



**ఖమ్మం (సూర్య ప్రతినిధి):** ఖమ్మం ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో తెలంగాణ మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం 12వ మహాసభ ఈ నెల 31 న పురస్కరించుకొని సోమవారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి వాల్ పోస్టర్ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం నిర్వహిస్తున్న మహాసభలు సంఘ బాధ్యుల అంకిత భావాన్ని చాటి చెబుతున్నాయని అన్నారు. గ్రామీణ వైద్యులకు తన అభినందనలు ప్రకటించినారు. మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ హసన్ జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ జానీ మియా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు షేక్ హసన్ వ్యవస్థాపకుడు షేక్ నజీరుద్దీన్ కోశాధికారి బాబుసాహెబ్ సంఘ జిల్లా నాయకులు ఆశ చాంద్ పాషా మహమ్మద్ సాహెబ్ అఫ్జల్ అమీర్ శ్రీరామ్ గిరి జానీ జుల్ఫికేర్ అలీ ఖలీల్ గౌస్ మియా సుభాని తదితరులు పాల్గొన్నారు.

## కవి బుక్కా సత్యనారాయణ కు రెడ్ క్రాస్ సొసైటీ. సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**ఖమ్మం(సూర్య ప్రతినిధి):** ఖమ్మం నగరం చర్చి కాంపౌండ్ లో గల సీనియర్ సిటిజన్ అసోసియేషన్ హాలులో రెడ్ క్రాస్ సొసైటీ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా శాఖ తరపునఆ శాఖ అధ్యక్ష కార్యదర్శులు వెలిమినేటి చంద్రమోహన్ ప్రధాన కార్యదర్శి సాదినేని జనార్ధన్ ట్రెజరర్ కే సత్యనారాయణ రెడ్డి వారి జిల్లా కార్యవర్గం సభ్యు ల సమక్షంలో ప్రముఖ కవి రచయిత డాక్టర్ బుక్క సత్యనారాయణకు డాక్టరేట్ పురస్కారం ప్రదానం చేసినందుకు వారిని ఘనంగా పూలమాలలతో సత్కరించి వారిని ఘనంగా సన్మానించారు. న్యూఢిల్లీలో దోమల చెన్నారావు ఫౌండర్ అండ్ చైర్మన్ ఫౌండర్ అండ్ చైర్మన్ నేషనల్ ప్రెసిడెంట్ చెన్నారావు వెల్ఫేర్ సొసైటీ న్యూఢిల్లీకి చెందిన కళామంచ్ ఏసీ ఆడిటోరియం ఆపోజిట్ ఆంధ్ర అసోసియేషన్ రోడ్ న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ కవి రచయిత సామాజిక సేవకులు డాక్టర్ బుక్కా సత్యనారాయణ కు ఆ వేదికపై డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. ఈ డాక్టరేట్ పురస్కారం తెలంగాణ రాష్ట్రంలో వీరు ఒకరికే డాక్టర్ దకటం ఎంతో చెప్పుకోదగ్గ విషయం. ఈ డాక్టరేట్ పురస్కారం అందుకున్న తొలి జిల్లా వ్యక్తిగా అరుదైన గుర్తింపు పొందారు. వీరు మున్సిపల్ కార్పొరేషన్ లో పదవి విరమణ పొందిన తర్వాత ప్రపంచ స్థాయి అవార్డులు 11జాతీయ స్థాయి అవార్డులు 12 రాష్ట్రస్థాయి అవార్డులు 20 జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ జిల్లా న్యాయమూర్తులు ప్రభుత్వ అధికారులు ఇతర సాహితీ సంస్థలు మరియు సాహితీవేత్తలచే పురస్కారాలు అందుకున్నారు.



## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని అమలు చేయడంలో విఫలమైనారు: సిపిఐ రామకృష్ణ....

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** భారత గణతంత్ర దినోత్సవాన్ని ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ ( ఏఐవైఎఫ్ ) ఆధ్వర్యంలో ఘనంగా, స్ఫూర్తిదాయకంగా నిర్వహించామని ఏఐవైఎఫ్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సభ్యులు టీ రామ కృష్ణ జాతీయ జెండాను ఎగరవేసి, భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్య సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరించుకొని, రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

**ఏఐవైఎఫ్ నాయకులు మాట్లాడుతూ..**

భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛలు, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి మౌలిక విలువలను యువత ముందుండి కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో యువత పాత్ర అత్యంత కీలకమని, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఏఐవైఎఫ్ ఎల్లప్పుడూ పోరాటంలో ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి. రామకృష్ణ, శేరిలింగంపల్లి మండల కార్యదర్శి కె. చందు యాదవ్, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కంటే వెంకట స్వామి, సహాయ కార్యదర్శులు ఎం. వెంకటేష్, జె. శ్రీనివాస్, అలాగే కున సుధాకర్, కున ఖాసీం, ఎస్. కొండల్, బి. నారాయణ, ఏ ఐ వై ఫ్ శేరిలింగంపల్లి మండల కార్యదర్శి కె శివ కుమార్,ఎం అశోక్,తిరుపతి,టీ మల్లేష్ ఎస్ రాఘవేంద్ర,వరలక్ష్మి, బి. రామస్వామి, వెంకటమ్మ , చిట్టమ్మ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

## రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి



**చండూర్, జనవరి 26(ప్రభాత సూర్య):** మునుగోడు నియోజకవర్గం లో చౌటుప్పల్, చండూరు మున్సిపాలిటీ లలో, అన్ని స్థానాలల్లో బహుజన్ సమాజ్ పార్టీ పోటీ చేస్తుందని బీఎస్పీ పార్టీ తెలంగాణ స్టేట్ కో ఆర్డినేటర్ బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు ప్రభు కుమార్, మంచాల శ్రీకాంత్ అన్నారు. నల్లగొండ జిల్లా, చండూరు మున్సిపాలిటీ పరిధిలో ముఖ్య కార్యకర్తల సమావేశం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో, బీఎస్పీ పార్టీ పోటీ చేసే, అభ్యర్థులను, గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జి బొడ్డు కిరణ్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు రవి శంకర్, బీఎస్పీ సీనియర్ నాయకులు సామ్రాట్ కిరణ్, నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల పరమేష్, నియోజకవర్గం ఇంచార్జి బొట్ట శివ, ఉపాధ్యక్షులు సుక్క రాములు, బివిఎఫ్ కన్వీనర్ తగరం నర్సింహా, నాంపల్లి మండల అధ్యక్షులు పుదరి ధనంజన్, చండూర్ మండల అధ్యక్షులు మల్లేష్, పల్లెటి రవి, వంశీ, బాలు ,సాయి, తేజ సీనియర్ నాయకులు అన్నీపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:**ఆదిభట్ల సర్కిల్-15 పరిధి తొర్రూరు డివిజన్ లో తుర్కయంజాల్ సహకార సంఘం ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.సంఘం సిఈఓ రాందాస్ జాతీయ జెండా ఎగురవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఐక్యత, నిజాయితీ, దేశసేవ విలువలను కాపాడుతూ ఆత్మను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు భాస్కర్, ప్రభాకర్,సిరిబాబు, కృష్ణ, శివ,తదితరులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర బిఆర్ఎస్వీ ప్రధాన కార్యదర్శి వి.అశ్వంత్ కుమార్ ...



**కూకట్ పల్లి, జనవరి 26 (ప్రభాత సూర్య) :** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీలోని 33వ బ్లాక్, 34వ బ్లాక్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్వీ ప్రధాన కార్యదర్శి వి.అశ్వంత్ కుమార్ స్థానిక ముఖ్య నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అశ్వంత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని, ప్రతి పౌరుడు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా చేసుకుని యువత ముందుకు నడవాలని ఆకాంక్షిస్తూ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర నగర్ ముఖ్య నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సంజీవ రెడ్డి, వెంకన్న, డాన్ భీమ్ రావు, సత్యనారాయణ, చిన్న సోమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మోతీనగర్ చౌరస్తాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కూకట్ పల్లి, జనవరి 26 (ప్రభాత సూర్య) :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మూసాపేట్ డివిజన్ పరిధిలోని మోతీనగర్ చౌరస్తాలో మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మోతీనగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజలే పాలించే విధానం ప్రారంభమైన ఈ రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని, రాజ్యాంగం కుల,మత, భాషా, ప్రాంతం అనే తేడా లేకుండా అందరికీ సమాన గౌరవం కల్పించిందని, ఇదే మన దేశానికి గొప్ప బలమని ఆయన రాజ్యాంగ గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి తిరుపతి, సీనియర్ నాయకులు నాగుల సత్యం ,మోహన్ రెడ్డి, కండోదర్, రవీందర్ ,నర్సింహా రెడ్డి, ధర్మయ్య, దినేష్, శ్రీకాంత్, అశోక్ ,నరేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు....





**సైబరాబాద్ ప్రభాత సూర్య :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్? లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. 1947 ఆగస్టు 15న ఢిల్లీలోని ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేసిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేశారు. అలాగే 1949 నవంబర్ 26న భారతదేశం రాజ్యాంగాన్ని ఆమోదించుకుని, సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా రూపుదిద్దుకుని, 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమలులోకి వచ్చిందని వివరించారు.భారత రాజ్యాంగం వల్లే ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులు లభిస్తున్నాయని సీపీ తెలిపారు. రాజ్యాంగబద్ధమైన పదవులన్నీ ప్రజల చేత ఎన్నికైన ప్రతినిధుల ద్వారానే నిర్వహిస్తున్నారని, ఇదే ప్రజాస్వామ్యానికి పునాదని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది కూడా రాజ్యాంగ పరిమితుల్లోనే తమ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలు, మహిళా సాధికారత, మహిళల ఓటు హక్కు వంటి హక్కులను రాజ్యాంగమే కల్పించిందన్నారు. ఆసియా, ఆఫ్రికా, యూరప్ సహా పలు దేశాల్లో రాజకీయ అస్థిరతలు, తిరుగుబాట్లు కనిపిస్తున్నప్పటికీ, భారతదేశం సురక్షితంగా నిలబడటానికి దృఢమైన రాజ్యాంగమే ప్రధాన కారణమని సీపీ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు, న్యాయవ్యవస్థలు రాజ్యాంగాన్ని కాపాడుతూ ప్రజల హక్కులను రక్షిస్తున్నాయన్నారు.ఈ సందర్భంగా అతి ఉత్కృష్ట, ఉత్కృష్ట సేవా పథకాల్లో ప్రతిభ కనబర్చిన సైబరాబాద్ పోలీస్ సిబ్బందిని సీపీ అభినందించారు. అలాగే రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం "పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ" అవార్డు పొందిన హెడ్ కానిస్టేబుల్ మర్రి వెంకట్ రెడ్డిని సీపీ అభినందించి సన్మానించారు. అలాగే నలుగురికి అతి ఉత్కృష్ట సేవా పతకాలకు ఎంపికయ్యారు. వీరిలో రిటైర్డ్ రోడ్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఎల్ సీ నాయక్, ఎస్ఐ షేక్ అబ్దుల్లా (మైలార్దేవ్‌పల్లి పీఎస్), ఏఎస్ఐ కె. రవీందర్ రెడ్డి (రాజేంద్రనగర్ ట్రాఫిక్ పీఎస్), ఏఎస్ఐ పొల్లంగారి సత్యనారాయణ రెడ్డి (మైలార్దేవ్?పల్లి పీఎస్)లకు ఈ పతకాలను ప్రదానం చేశారు. అలాగే ఉత్కృష్ట పతకాలకు ఎంపికైన 11 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు ప్రదానం చేశారు. వీరిలో గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ గోనె సురేష్, ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ హెడ్ కానిస్టేబుల్ కె. నాగేశ్, ఫింగర్ ప్రింట్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ కుమ్మరి సురేందర్, కానిస్టేబుళ్లు అవుసుల పురుషోత్తం, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ (ఎశీ టీ); లింగాల కరుణాకర్, షాద్‌నగర్ పోలీస్ స్టేషన్; ఎం. యాదయ్య, ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్; సిద్ధాపురం చంద్రశేఖర్, ఆర్‌టీఏఎం సెల్; కె. కిషోర్ బాబు, సీటీసీ సైబరాబాద్; రాజమోని జనార్ధన్, ఈ--చలాన్ విభాగం; ఇ. కృష్ణయ్య, ఆర్‌టీఏఎం సెల్; గొల్ల ప్రవీణ్ కుమార్, ఆర్‌టీఏఎం సెల్ సీపీ చేతుల మీదుగా పతకాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డీసీపీ సి.హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, డబ్ల్యూ ఢ సీఎస్‌డబ్ల్యూ డీసీపీ సృజన కరణం, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, ఏడీసీపీలు, ఏసీపీలు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, చీఫ్ అడ్మిన్ ఆఫీసర్ గీత, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, ఇన్ స్పెక్టర్లు, మినిస్టీరియల్ స్టాఫ్, వివిధ సెక్షన్ ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి, జనవరి 26 (ప్రభాత సూర్య) :** శేర్లింగంపల్లి, నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధ్యక్షులు, కార్యదర్శి జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి సిఐ కెవి సుబ్బారావు, ఎస్సై చంద్రశేఖర్ పాల్గొన్నారు. సిఐ, ఎస్ఐ కు రామకృష్ణ వెల్ఫేర్ కమిటీ మేమంటూ, సీట్లు అందజేశారు. అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ మా కాలనీలో ప్రతి సంవత్సరం జెండా కార్యక్రమము కాలనీవాసులు, కమిటీ సభ్యులు సమక్షంలో ఘనంగా నిర్వహించుకుంటామని అన్నారు. నిర్వహించుకున్నాం. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, జి ప్రసాద్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం, నరేందర్ రెడ్డి, శ్రీనివాసరావు, సుధాకర్, కిషోర్, సునీల్ పటేల్, వెంకటేశ్వరరావు, రాఘవేందర్, సూర్యనారాయణ, కేవీ రావు తదితరులు పాల్గొన్నారు.

## 77 వ జాతీయ జెండా ఆవిష్కరణ

### బుడమర్లపల్లి సర్పంచ్ కారింగు జానయ్య గౌడ్



**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ జిల్లా కనగల్ మండల పరిధిలోని బుడమర్లపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులకు గ్రామపంచాయతీ ఆవరణంలో పూలమాల వేసి జాతీయ జెండాను ఎగరవేసిన సర్పంచ్ కారింగు జానయ్య . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు స్వతంత్రం కోసం పోరాడి త్యాగాలు అర్పించిన మహనీయుల త్యాగాల వల్ల సిద్ధించిన ఈ స్వాతంత్యాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ పలాలను ప్రతీ పౌరుడు అనుభవించేలా చూడడమే మన లక్ష్యం, బుడమర్లపల్లి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు . అనంతరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఆట, పోటీల్లో, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.స్కూల్లో గానీ గ్రామంలో ఏ సమస్య ఉన్న నా సమస్యగా తీసుకొని పరిష్కారం చేస్తానని ఆయన అన్నారు. గ్రామ సభ నిర్వహించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళాకారులను, వారసత్వ కట్టడాలు, స్వాతంత్ర పోరాట యోధులు, డప్పు వాయిద్యాలు, ప్రాచీన గుడులను, గుర్తించి గ్రామపంచాయతీ నుండి అప్లోడ్ చేస్తామని, బుడమర్లపల్లి మంచి గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ కందుల రమేష్,, వార్డు సభ్యులు వినోద్, సరిత, నగేష్, శిరీష, సంతోష, రమణ, ప్రవీణ్, కార్న్ పెద్ద యాదయ్య, చెదురుపల్లి సైదులు గౌడ్ నరసింహ సైదులు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉంది

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



**బాలానగర్, జనవరి 26 (ప్రభాత సూర్య) :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కూకట్?పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో ఖాదర్, రుక్మొద్దీన్, మాదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులతో కలిసి ఏ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధు గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనారిటీ కో- ఆర్డినేటర్ అడ్వకేట్ హుస్సేన్, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహా, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, డివిజన్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు నరేష్ కుమార్, డివిజన్ ఉపాధ్యక్షులు మాదారి శ్రీనివాస్, ముప్పురి బాలరాజు, సీనియర్ సభ్యులు పి తిరుపతయ్య యాదవ్, ఎండీ. హలీమ్ భాయ్, వాహద్, శంకర్ గౌడ్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్షద్ సోను తదితరులు పాల్గొన్నారు.

## చలో ఇందిరా పార్క్ తపస్ నల్గొండ జిల్లా శాఖ



**నల్గొండ ప్రభాత సూర్య:** పెండింగ్ బిల్లులు చెల్లింపుకై బీజేపీ ఎంఎల్సీల 24 గంటల ధర్నాకు సంపూర్ణ మద్దతు తెలిపిన తపస్ నల్గొండ జిల్లా శాఖ. తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ,ఉపాధ్యాయుల మరియు పెన్షనర్ల పిఆర్సి అమలు మరియు పెండింగ్ బిల్లుల సత్వర చెల్లింపులకై తపస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు శ్రీ.ఏవీఎన్ రెడ్డి శ్రీ.మల్కా కొమరయ్య మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ శ్రీ.అంజి రెడ్డి తేది: 27-1-2026, మంగళవారం ఇందిరా పార్క్" దగ్గర నిర్వహించ తలపెట్టిన 24 గంటల ధర్నాకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నల్గొండ జిల్లా శాఖ పక్షాన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బత్తిని భాస్కర్ గౌడ్, రేణికుంట్ల రాజశేఖర్ సయుంక్తంగా తెలియజేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగ ఉపాధ్యాయ మరియు పెన్షనర్ల పెండింగ్ బిల్లులు సత్వరం మంజూరు చేయాలని మరియు పీఆర్సీ అమలు చేయాలని డిమాండు చేశారు శాసనమండలి సభ్యులు ల చేపడుతున్న దీక్షకు ప్రభుత్వం దిగిరాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని,ఈ దీక్షకు జిల్లాలో ఉన్న పెన్షనర్లు పూర్తి మద్దతు పలకాలని విజ్ఞప్తి చేసారు.కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు ఇరుగు శ్రీరాములు , కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ గారు,పొనుగోటి రవీందర్ రావు, కొమిరెల్లి భాస్కర్ రెడ్డి గారు,కంచనపల్లి విజయకుమార్ ,మరియు అలుగుపల్లి పాపిరెడ్డి పాల్గొన్నారు.

# గుండ్ల మాచునూర్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 26: హత్నూర మండలం గుండ్లమాచునూర్, పాల్పనూర్,రెడ్డి ఖానాపూర్,చింతల చేరు, సాదుల్ నగర్ గ్రామాలలో సోమవారం ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మొదట భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయంమొల్ల నర్సింగ్ రాజ్ జాతీయ జండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి రాజ్యాంగం ఆమోదం ద్వారానే ప్రజలకు రాజకీయ పరిపాలనా పరంగా అనేక రకాల హక్కులు వచ్చాయని అన్నారు.స్వాతంత్రానికి పూర్వం దేశ ప్రజలకు వలసపాలకులు రాజరికపుపాలకుల పాలనలో పాలకులు చెప్పిందే అమలయ్యేదన్నారు.భారత రాజ్యాంగ ఆమోదం ద్వారా దేహంలోని కోట్లాది మంది ప్రజలకు



విద్యా,వైద్యం,లాంటి సదుపాయాలు పొందే అవకాశం వచ్చిందన్నారు.రాజకీయ సామాజిక ఆర్థిక హక్కులు భారత రాజ్యాంగం కల్పించిందన్నారు.భారత రాజ్యాంగంలో అంబేద్కర్ పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బ్యాగరి శ్రీహరి,ఉప సర్పంచి శంకర్,వార్డు సభ్యులు లక్ష్మీ, శ్రీనివాస్,నర్సింలు,సంతోష,శివ, జంగయ్య, అంకిత, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి

### ఎంజేపీటీ పాఠశాల, కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు: ప్రిన్సిపల్ బి శిరీష



చౌటుప్పల్. జనవరి 26. ప్రభాత సూర్య : విద్యార్థులు చిన్నతనం నుంచే దేశభక్తిని పెంపొందించుకొని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఎంజేపీటీ బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ బి శిరీష అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ పాఠశాల, కళాశాలలో 77వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి శిరీష జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని తెలిపారు. స్వాతంత్రం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజునే గణతంత్ర దినోత్సవం జరుపుకుంటామని వివరించారు.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్డుగా నిలిచిన గోడ భార్యభర్తల బంధానికి .. కోతులారంలో వివాదం

**మునుగోడు, జనవరి 26 (ప్రభాత సూర్య):** మునుగోడు మండలములోని కోతులారం గ్రామానికి చెందిన ప్రజా అభ్యుదయ వాది,స్వతంత్ర సమరయోధుడు వట్టికోటి నరసింహ 2001 లో మృతి చెందారు.నరసింహ స్మారకార్థం గా గ్రామ ప్రజల సహాయంతో ఒక



స్థూపాన్ని కట్టారు. నరసింహ బార్య ఆదివారం మృతి చెందారు.బర్త సమాధి పక్కనే భార్య సమాధి కట్టాలని గ్రామస్థులు ఉద్దేశం.బర్త సమాధి ఉన్న స్థలం హైదరాబాద్ వారిది కావడం,అతనికి తెల్వకుండా సమాధి నిర్మించడంతో పోలీసులకు పిర్యాదు చేయగా,అధికారులు పరిశీలించి ఎవ్వరు కూడా లోపలికి ప్రవేశం లేదని తెలిపారు.పోలీసుల నడుమ సమాధి నిర్మాణం.గ్రామ ప్రజల దృష్టిలో వట్టికోటి నరసింహ లింగమ్మ దంపతులు సేవాభావం,త్యాగానికి ప్రతీకలు కాగా,,పకాలకు గోడ నిలిచిందని భావన వ్యక్తం అవుతున్నాయి...

## హత్నూర లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి26:** మండల కేంద్రమైన హత్నూర గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పర్వీన్ షేక్.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకర్. పోలీస్ స్టేషన్లో హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి,హత్నూర గ్రామపంచాయతీ



ఆవరణలో నూతన సర్పంచ్ నల్లోల్ల ఎల్లయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.వివిధ పార్టీ కార్యాలయాల వద్ద ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల వద్ద. మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యూ తేజ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం తహసీల్దార్ పర్వీన్ షేక్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో హత్నూర గ్రామ సర్పంచి నల్లోల్ల ఎల్లయ్య.ఉప సర్పంచ్ మానస రవీందర్ గౌడ్.మాజీ సర్పంచులు. ఆకుల కిష్టయ్య.వీరస్వామి గౌడ్. మాజీ వైస్ ఎంపీపీ.పండుగ లక్ష్మీ రవి కుమార్.మాజీ పిఎసిఎస్ డైరెక్టర్.గుండా రాములు. నాయకులు.నల్లోల్ల పెంటయ్య. నాగ ప్రభువు గౌడ్ స్వామి.వల్లి గారి లక్ష్మీనారాయణ.రామే రాములు.అల్తాఫ్ హుస్సేన్.వల్లి గారి సాయికుమార్,పెంటేష్,వార్డు సభ్యులు.మేరాజ్.నాగేష్.శీను. ధనుంజయ.పొట్ల గళ్ళ కృష్ణ. శ్రీకాంత్.అబ్దుల్లా. తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ లోఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 26 :** కలెక్టరేట్లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం జాతీయ గీతాలాపనతో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు, బాధ్యతలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఉద్యోగి



నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, పాండు, జిల్లా అధికారులు, విద్యార్థులు, కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకం ఆవిష్కరణ- డాక్టర్ కేశవులు ముదిరాజ్

**నల్గొండ ప్రభాత సూర్య :** సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. నల్గొండలో పెద్ద గడియారం సెంటర్లో సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మన్ డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ జాతీయ పథకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో భారత దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్నదని చెప్పారు. సంక్షేమ పథకాలు పేదలకు, అన్నివర్గాలకు అందాలని ఆకాంక్షించారు. రాజ్యాంగాన్ని పరిరక్షికుంటూ ఓటరు చైతన్యమే ఓటు హక్కు ను వినియోగించుకుని చట్ట సభలకు మంచి నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు అమరవీరులకు నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో నోముల క్రాంతి యాదవ్, వైద్యుల సత్యనారాయణ, సదాలక్ష్మి, నిర్మల, అశోక్, ఖంజర శ్రీను, పరమేశ్, యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77వ.గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గట్టుపల్ ప్రభాత సూర్య జనవరి26గట్టుప్పల్:** మండలం,వెల్మకన్నె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77 వ.గణతంత్ర దినోత్సవం వేడుకలు జాతీయ జెండా ఆవిష్కరణ.జరిగిన.సందర్భంగా రొయ్య విజయ నరసింహ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు జిల్లా పరిషత్ స్కూల్.ప్రైమర్ స్కూళ్లకు ఆటల పోటీలో గెలిచిన విద్యార్థులకు.ప్రైజులు ఇస్తూ విద్యార్థులను.అభినందిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ త్యాగం రాసిన రాజ్యాంగం వారి యొక్క జీవితంలో ఇలాగే.ఉపాధ్యాయులుగా.మంచి పొందాలని నేటి బాలలే రేపటి పౌరులుగా అధికారులుగా ఎదిగి తద్వారా సమాజంలోని ఆటంకాలని అసాంఘిక శక్తులను ఎదిరించి సమాజాన్ని మంచి మార్గంలో నడిపిస్తూ సమాజ శ్రేయస్సుకి దేశానికి మంచి పేరు తేవాలని చక్కని సందేశం తెలియజేశార. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల స్వప్న రమేష్ ఉప సర్పంచ్ గంగన బోయినమహేష్ వాడు మెంబర్లు టేకుమడ్ల శ్రీరాములు ఆవుల ప్రేమ్ సుందర్. భీమనపల్లి రమేష్. కంపే దుర్గయ్య.రావుల ఎల్లప్ప చైర్మన్ భీమనపల్లి పారిజాత.పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు చీ. లింగయ్యగూ. దేవదాస్ ఐ. వాచస్పతి చారి బి. మల్లయ్య జబున్నీసా బేగం , దీ. మల్లేష్, ఖ. సుమ, కొండ పరమేషం. గ్రామ ప్రజలు తదిపర్లు పాల్గొన్నారు.





## ముచ్చర్ల గ్రామంలోజాతీయ జండాను ఆవిష్కరించిన సర్పంచి బ్యాగరి యాదగిరి.

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 26:** హత్నూర మండలం ముచ్చర్ల గ్రామంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచి యాదగిరి జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి రాజ్యాంగం ఆమోదం ద్వారానే ప్రజలకు రాజకీయ పరిపాలనా పరంగా అనేక హక్కులు కల్పించ బడ్డాయన్నారు.స్వాతంత్రానికి పూర్వం దేశ ప్రజలకు వలసపాలకుల రాజరికపు పాలకులు చెప్పిందే అమలయ్యేదన్నారు.దేశ సార్వభౌమత్వాన్ని , రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు గౌరవించాలన్నారు.భారత రాజ్యాంగ విలువలను పాటిస్తూ దేశాభివృద్ధి లో భాగస్వాములు కావాలని సర్పంచి యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బ్యాగరి యాదగిరి తోపాటు వార్డు సభ్యులు,మాజీ ఎంపీటీసీ మీనంపల్లి కిషన్ గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## మెమోరియల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన అల్గోల్ గ్రామ యువకులు



**కూకట్ పల్లి జనవరి 26 (ప్రభాత సూర్య) :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా జహీరాబాద్ మండల్ అల్గోల్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు గ్రామానికి సంబంధించిన యువకుల వారి మిత్రుల జ్ఞాపకార్థం కీర్తిశేషులు సి జగన్నాథ్ రెడ్డి జి ప్రవీణ్ కుమార్ సిహెచ్ మహేష్ కుమార్ టి ప్రవీణ్ రెడ్డి వారిని గుర్తు చేసుకుంటూ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఇందులో చాలా టీమ్స్ పాలుగోణీ చివకీ ఫైనల్ కి చేరుకున్న టీమ్స్ దక్కన్ క్రికెట్ క్లబ్ టీం మరియు వీర హనుమాన్ క్రికెట్ క్లబ్ టీమ్ల మధ్య హోరాహోరీగా జరిగింది పది వొర్స్ మ్యాచులో డిసిసి 10 ఓవర్స్ లో58 పరుగులు చేయగా విహెచ్ సి సి 8.2 ఓవర్స్ లో చాకచక్యంగా 59 పరుగులను సాధించి విజేతగా నిలిచింది గ్రామ ప్రజలు వారిని వారి యొక్క మిత్రులకు వారికి ఆ యొక్క జ్ఞాపికను అంకితం చేసినందుకు అభినందించారు వారి మిత్రులను గుర్తు చేసుకుంటూ ఆపోజిట్ టీమ్ వారు గెలిచిన టీం వారు చాలా బాధపడ్డారు ఈ సమయంలో వారు మా మధ్య లేనందుకు చాలా బాధాకరంగా ఉందని మరోసారి గుర్తు చేసుకున్నారు.



## గట్టుపల్ తహశీల్దార్‌కు ఉత్తమ సేవ అవార్డ

గట్టుపల్.ప్రభాత.సూర్య.జనవరి26:నల్లగొండ జిల్లా గట్టుప్పల మండల తహశీల్దార్ రాములుకు మండలంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఉత్తమ సేవ అవార్డు ఈరోజు లభించింది. రిపబ్లిక్ డే వేడుకల్లో జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అవార్డును అందజేశారు. ప్రజలకు సమర్థవంతమైన పరిపాలన, భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేసినందుకు ఈ అవార్డును ప్రదానం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. తహశీల్దార్ రాములు మాట్లాడుతూ ప్రజల సహకారం, సహచర అధికారుల మద్దతుతోనే ఈ గుర్తింపు సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని తహశీల్దార్ అన్నారు.

## మధుబాని పెయింటింగ్ పోటీలో ద్వితీయ బహుమతి -మంచాల కేయోష




నల్గొండ పట్టణ మిర్యాలగూడ రోడ్డులో పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం లో నిర్వహించిన మధుబాని పెయింటింగ్ పోటీలో మంచాల కేయోష మూడవ తరగతి గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ద్వితీయ బహుమతిని అందజేశారు. వారి కుటుంబ సభ్యులు సబిత, హిమాన్ష హర్షం వ్యక్తం చేశారు.

## మహాలక్ష్మి కానుక పంపిణీ



**వేములపల్లి ప్రభాత సూర్య న్యూస్ । జనవరి 26:** వేములపల్లి మండలంలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో ఆడపిల్లల సంక్షేమానికి సర్పంచ్ దేశి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామంలో ఇటీవల ఆడబిడ్డకు జన్మనిచ్చిన కుటుంబానికి మహాలక్ష్మి కానుకను అందజేశారు.గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో గ్రామంలో పుట్టే ప్రతి ఆడబిడ్డ పేరున రూ.5,000 ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తామని ఇచ్చిన హామీని సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అమలు చేశారు. హామీ మేరకు ఇటీవల ఆడబిడ్డకు జన్మనిచ్చిన చిర్ర కిరణ్‌కళ్యాణి దంపతుల కుమార్తె పేరున రూ.5,000 ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, రిపబ్లిక్ డే సందర్భంగా ఆ పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేశి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "ఆడపిల్ల పుట్టుక ఆనందానికి, గర్వానికి కారణం. గ్రామంలో ఆడపిల్లల భవిష్యత్తు భద్రంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. విద్యతో పాటు ఆర్థిక భద్రత కల్పించడమే మా లక్ష్యం. ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వినోద్, పంచాయతీ కార్యదర్శి సామ్రాజ్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, గ్రామ పెద్దలు పాల్గొని సర్పంచ్‌ను అభినందించారు. ఆడపిల్లల సంక్షేమానికి తీసుకుంటున్న ఈ నిర్ణయం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని వారు ప్రశంసించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 26:** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి వివరాలను సంక్షిప్తంగా వివరించారు.వేడుకల్లో భాగంగా డీఆర్డీఓ, హౌసింగ్, వైద్య ఆరోగ్య శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అగ్నిమాపక శాఖ, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ, పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో శకట ప్రదర్శనలు నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు.ఉత్తమ సేవలు అందించిన అధికారులు,



ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ప్రశంసా పత్రాలను అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ఆరు పాఠశాలలకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఉత్తమ శకటాలుగా ఎంపికైన డీడబ్ల్యూఓ, డీఆర్డీఓ, జిల్లా రవాణా శాఖ, పోలీస్ శాఖలకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు.కులాంతర వివాహాలు చేసుకున్న 41 జంటలకు ఒక కోటి రెండు లక్షల 50వేల రూపాయల చెక్కును అందజేశారు. తొమ్మిది మంది దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలు పంపిణీ చేశారు. వీరిలో



ఐదుగురికి ల్యాప్‌టాప్‌లు, ఒకరికి ట్యాబ్, ముగ్గురికి 5జీ మొబైల్ ఫోన్లు అందజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్, టి జి ఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి లువివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవిన్యూ డివిజనల్ అధికారులు రాజేందర్, దేవుజా, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఘన తంత్రం దినోత్సవ వేడుకలు

**అమీన్ పూర్ జనవరి 26 ప్రభాత సూర్య:** మండలం లోని గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమీన్పూర్ సర్కిల్‌లో జాతీయ పతాక ఆవిష్కరణగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని సర్కిల్ కార్యాలయం, నారాయణరెడ్డి కాలనీ, గుట్టకమాను, ఎన్ఆర్ఐ కాలనీ, నర్రగూడెం తదితర కాలనీలలో కాంగ్రెస్ సర్కిల్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రమేష్ యాదవ్ మున్నా, బంధంకోము సతి,శశిధర్ రెడీ, మల్లేష్, బిక్షపతి, సలీమ్, ఈశ్వర్ రెడ్డి,



రామ్ చధర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, బిళ్ళ శీను, మహిపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మల్ల రావ్, నగేష్, బాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు...






- అభివృద్ధికి చిరునామా పటాన్చెరు..
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్
- అంగరంగ వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు..
- 77 మీటర్ల జాతీయ జెండాతో మార్చ్ ఫాస్ట్
- 4 లక్షల 40 వేల రూపాయల సొంత నిధులచే నగదు బహుమతులు పంపిణీ..

**పటాన్చెరు జనవరి 26 ప్రభాత సూర్య:** మండలం లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ సహకారం..ప్రజల అండదండలతో పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. జిహెచ్ఎంసి, మైత్రి మైదానం, ఎంపీడీవో, ఎమ్మార్వో, ముదిరాజ్ భవన్ తో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి ఉపాధి కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష్యాలను సాధిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అశ్వాలతో కలిసి 77 మీటర్ల జాతీయ జెండాతో నిర్వహించిన మార్చి ఫాస్ట్ అందర్నీ అలరించింది. అనంతరం నియోజకవర్గ పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ అందరినీ అలరించాయి. వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన పాఠశాలలకు ప్రథమ బహుమతి 20 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 15 వేల రూపాయలు, తృతీయ బహుమతి 10 వేల రూపాయలు, పోటీలో పాల్గొన్న ప్రతి పాఠశాలకు 5000 రూపాయల చొప్పున 4 లక్షల 40 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జెడ్పీటిసి జైపాల్, మాజీ కార్పొరేటర్ సపానదేవ్, తహసిల్దార్ హరి బాబు, ఎంపీడీవో యాదగిరి, డీఎస్పీ ప్రభాకర్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఎంఈఓలు నాగేశ్వరరావు నాయక్, రాథోడ, సీఐ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్త లక్ష్మణ్ పటేల్ జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, జనవరి 26 (ప్రభాత సూర్య) :**తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి జర్నలిస్టులు, మున్నూరు కాపు సంఘ ప్రతినిధులు, సామాజిక నాయకులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన పలువురు వక్తలు, జర్నలిజం రంగంలో కొత్త లక్ష్మణ్ పటేల్



సేవలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ముఖ్యంగా మున్నూరు కాపు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు సామాజిక న్యాయం కోసం ఆయన చేస్తున్న పోరాటం అభినందనీయమని పేర్కొన్నారు. జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ, తనపై చూపుతున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో పెరుక రమేష్ పటేల్, స్టేట్ కో ఆర్డినేటర్ దాదె వెంకట్ పటేల్, పగడాల వెంకటేష్ పటేల్, రమేష్ పటేల్ వంగల, బొల్లోజి అరుణ్ కుమార్ పటేల్, తోట ఆంజనేయులు పటేల్, ఇప్ప రాకేష్ పటేల్, పంతం వెంకటేష్ పటేల్, శ్రీధర్ పటేల్ పాల్గొని ఉత్సాహభరితంగా, ఆత్మీయ వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.